
To
M. R. Ry.

సంవత్సర చందా రు. 4




జమీందారీ రైతు సంఘ పక్షమున ప్రకటింపబడు వారపత్రిక.

సంపుటము॥ ౧. శనివారము. 3-10-1931. నెల్లూరు. సంచిక ౨౫

# నెల్లూరుజిల్లా జమీందారీ రైతు మహాసభ.

—❦—

## శ్రీ విశ్వనాథదాసు మహాశయులుగారి అధ్యక్షోపన్యాస భాగములు:—

సోదర సోదరీ ప్రతినిధులారా! మిత్రులారా!!

అధ్యక్షునిగా యెన్నుకొని నందుకు మీకు హృదయ పూర్వకమగు కృతజ్ఞత. నేను ఒక జమీందారీ రైతునైయుండి యీ రాష్ట్ర జమీందారీ రైతుల సేవయందు నా జీవిత విశేషభాగమును గడపియు, నెల్లూరు జమీందారీ రైతుసంఘ పరిచయమందుటచేతను యీ రాష్ట్ర జమీందారీ రైతులయొక్కయు ముఖ్యముగ నెల్లూరుజిల్లా జమీందారీ రైతుల యొక్క కష్టనిష్ఠురములు బాగుగ తెలియునని చెప్పుకొనగలను.

## జమీందారీ రైతు కేవలము అభాగ్యుడు.

ఈ దేశమున జమీందారీ రైతులకంటె దురదృష్టవంతుడు మరియొకడు లేడు. ఇతర రైతుల తోపాటు రాష్ట్రీయ కేంద్ర ప్రభుత్వములకు సర్వవిధముల పన్నుల చెల్లించుచు, తాను సేద్యముచేసిన భూమిలోని ఫలితములో "వగపాలు" పద్ధతిపై తన భూస్వామికి చెల్లించ వలసియున్నది, అడవులలో రైతాంగపు హక్కులు యితనికి యొసంగబడలేదు. సంస్థానం ఉద్యోగులకు నజరానాలు, భూస్వామికియెట్టి చాకిరిలేగాక అనేకములైన అశాస్త్రీయమైన పన్నులు కట్టవలసి యున్నది. ఫలంపురావచ్చిన పైరుల చూచి సోదర రైతులు సంతోషపడుచుండ యితని కష్టములు ప్రారంభ మగుచున్నవి. "పంచుకొనే పద్ధతి" క్రింద యితడుంటుటచే తనపైరు ఫలితము అంచనా వేయుటకై జమీందారునకై నీచనమ్రతతో వేచి యుండవలయును.

ఉద్యోగులకు పక్క తాకములు వేయవలెను. యిట్టిసందర్భములను అనేకములను నేను ఎరిగించి యున్నాను. పంటపండి డిసెంబరులో కోయవలసి దానిని భూస్వామి రానందున ఫిబ్రవరి వరకు నిలిపి దానికి కాపలాగాయుటయె గాక కోర్టుద్వారా పరిష్కారము చేసికొనుటకు నీరసరైతు చాలాధనమును హెచ్చించవలసి యున్నది. దీనిఫలితముగా జమీందారుని ద్వేషమునకు పాత్రుడగుచున్నాడు. ధనము న్నాయిచ్చువారిస్థితి కూడయింతే. రివిన్యూ ఆఫీసు పమానమున వ్యాయమని చుట్టుపట్ల రైతు వారివ్యవసాయ దారుడుః నివని యెరుగని భారవంతమైన శిస్తును ఇతనిపై విధించుచున్నాడు. కపాలగోచాలలో వచ్చేఫలితమంతా శిస్తుకే సరిపోవుచున్నది. యికకరువో వెల్లువో సంభవించు సంవత్సరము పెట్టుబడి పెట్టినదంతయు నాశనము యగుటయేగాక భూస్వాములకు కట్టవలసిన 'రెంటు' లకుగా నానాతిప్పలు పడుచున్నాడు. తనభూస్వామి దయాదాక్షిణ్యములకు పాత్రుడైననేగాని ఒకక్రొత్త చెరువు కట్టుటగాని పాతచెరువు రిపేరు చేయుటగాని, వ్యవసాయమునకు నీరుసంపాదించు కొనుటగాని, సాధ్యముగాక దురదృష్టస్థితి ననుభవించుచున్నారు. యీ పరిస్థితులలో యెవరుగాని వ్యవసాయవృత్తి నవలంబించగలరా? ఇక జమీందారీ రైతుకలకువ్యవసాయము సాగించుచున్న వరిన వారికి గత్యంతరములేదు.

## రైతు స్థితి అప్పుడు ఇప్పుడు.

భారతీయ కృషికుడు సదా భూమికిస్వంతదారు. హిందూరాజుల యేలుబడిలో గ్రామస్థులందరు కలిసి ఫలితములో నిర్ణీత భాగమును రాజుకు చెల్లించుచుండినారు. ఇది ఫలితములో పన్నెండవవంతో ఎనిమిదవవంతో వుండినదికాని, ఎప్పుడుగాని ఆరవవంతుకు పైబడలేదు. ఇట్లు రైతుభూమికి నిక్కైక స్వాతంత్ర్యదారుగానుండి మామూలు రెంటునుకట్టుచుండినాడు. శిస్తుయొక్క రూపగుణములన్నియు యింతవరకు యిమిడియున్నవని పన్నులవిచారణ సంఘమువారు అభిప్రాయ పడియున్నారు. స్వంతదారగు కృషికుడు శిస్తునేయిచ్చుచుండినాడు గాని ఎప్పుడుగానీ రెంటును చెల్లించలేదు. హైందవకృషికునికి స్వయం నిర్మిత ధర్మకర్తలు దయగల బ్రిటీషుపాలకులు యీ దేశము నందలి భూమిహక్కు విధానమును అర్థము చేసుకొనక చేసికొనుటకు ప్రయత్నించక వీరికి అనుకూలపద్ధతిని ప్రవేశ పెట్టినారు. కార్నువాలీస్ ప్రభువు స్వదేశమునకు పంపిన డిస్పాచీల (పరిస్థితుల తెలిపేలెఖలు) వలన రాజకీయ కారణములతో బ్రిటీషువారు కావలయునుదే రెంటును పుచ్చుకొనే (జమీందారులు) ఒక క్రొత్త తరగతిని పుట్టించివారిని భూమికిస్వంతదారులు అనిపిలిచినట్లు స్పష్టమగుచున్నది. ఇట్లు అప్పుడు ప్రజాపాలకులుగానుండి తమకు అత్యంతదానులను సహాయముతో తమ పాలనమును సుస్థిరముగజేసికొని రైతుల పీల్చిపిప్పి చేయుటకు ప్రారంభించిరి. మరియు

కలమాపోటితో భూమికి స్వంతదారుగు రైతు కూలి చేయు ఒకవిధమగు వ్యవసాయదారుడై మరల్ల జాతీయ సివిల్ సర్వీస్ వారిహయాంమ కాయుచున్నాడు. మదరాసు రాష్ట్రమున 1802 మొదలు రైతు ప్రభుత్వమునకున్న రెంటు నిమకొనసాగెను జమీందారులు ప్రత్యేకముగా యేర్పడి భూమిహక్కును, అడవులు, నీటివనరుల పై మామూలు హక్కులను రైతుకు లేకుండా చేసినారు తరువాత జరిగిన చరిత్రను చూచిన, రైతుసంఘములను ప్రభుత్వము ఎట్లు ధనికులు పక్షమువహించి దానిచేగలూ హక్కుల దయాదాక్షిణ్యములకు రైతును వదలి వేసెనో తెలియగలదు. 1802 లో పాత రైతు పద్ధతి నిర్మూలించబడినది. తరువాత రైతులు తమ ఆక్రమణ (రైతుహక్కు) హక్కును పొందుటకు బ్రిటీషు సామ్రాజ్యమునందు 80 ఏండ్లు పోరాడవలసి వచ్చినది. క్రమేణా జమీందారు రెంటును హెచ్చించి హెచ్చించి ఫలితములో సగభాగమునకు పొందుటకు రైతును బద్ధునిచేసి కాపాడిన ప్రయత్నముల చరిత్ర చెప్పుచున్నది. దీనివలన రైతు దుర్భాగ్యమైన బ్రిటీషు అధికారముతో పోరాడి పై 1408 లో కాపాడబడిన ఎస్టేట్సులాండు ఆక్టు వలన ఉచ్ఛస్థితిని పొందుట విశదమగుచున్నది. ఇది జమీందారుల కోర్కెల నన్నిటిని న్యాయసమ్మతముచేసి విశేషాధికారము నొసంగి రైతును హైకెన్యా కోర్టులకు తేమినది.

## 1908 ఎస్టేట్సు ల్యాండు ఆక్టు.

బ్రిటీషు పాలకులు భూమిహక్కు సంబంధములగు హక్కులన్నిటి రైతుకు లేకుండచేసి తరువాత 160 ఏండ్లు రయితులు గావించిన తీవ్రఆందోళనమున 1908 లో ఆక్టు పెన్సీ హక్కును రైతుకు ఒసంగి వారు 1908 ఎ. ల్యా. చట్టమును ప్రవేశపెట్టిరి. గా. సభ్యులు పోర్ట్రన్ గారు యీ ఆందోళన ఫలితముగ కొన్ని సంస్థానములందు శాంతిభంగము కలిగినదని అంగీకరించిరి మనదేశమువంటి జనసమ్మర్దము గల దేశములో వ్యవసాయదారుడు సాలుకు సగము కాలము పనిలేక సోమరిగా నుండవలసిన పరిస్థితులలో రెంటును గుంజువిధానమును జమీందారుని యిష్టానుసారముగాగాక ఒక నిర్ణీత పద్ధతిలో నిబంధించి మరాసాలు అడవులను గూర్చిన హక్కులను ఒసంగనిదే ఆకుపెన్సీహక్కును ఒసంగినంత మాత్రమునన రైతుకు ఏటుల ఉపయోగముగాని ఉండజాలదు. వీటిని ఎ. ల్యా. ఆక్టు రైతుకు ఒసంగలేదు. రెంటును హెచ్చించు అధికారమిందు కల్పించబడినది. ఒక వ్యాజ్యములో హైకోర్టులో ఒక మదరాసు హైకోర్టు జడ్జి ఈ అధికారము రైతుయొక్క అమూల్యహక్కుల నిర్మూలించుచున్నదని వాకొని యున్నారు. 1935 లో సెలెక్టు కమిటీ సెరీ స్క తేసిన ఏ. ల్యా ఆక్టు కరువు. వెల్లువలు. దుస్థితు లేర్పడిన సంవత్సరములలో రెంటును తగ్గించి చేయుట, వసూలు చేయకుండుట మొదలగు సదుపాయముల కల్పించినది కాని జమీందారులను తృప్తిపరచుటకు గాను చివరకు యీ సదుపాయముల కొట్టివేయవలసివచ్చినది ఇట్లే జమీందారు సరి జలాధారముల మరమ్మత్తులో కాపాడవలయునను న్యాయస్థానపు తీర్పులుగూడ చట్టముగ చేయబడలేదు. 1908 సం|| రపు చట్టము ప్రయోజనకారులగు మార్పులన్నిటిని గోల్పోయి రైతుకు రక్షణ గూర్చి వ్యవసాయమును ప్రోత్సహించుటకు మారుగా ఇష్టమువచ్చిన రీతి రెంటుల హెచ్చింపు సూక్ష్మంగా వసూలు చేసికొనుటకు రైతు అభివృద్ధికి దేశభాగ్యమునకు ఎట్టి బాధ్యతయును గాని వహింపక దరిద్ర రైతును పీడించుటకు అనువైన ఒక ఆయుధముగా యిది జమీందారుల చేతికిచిక్కినది. మరియు ధర్మ రెంటు పెటల్ మొటు సెసెస్ వేసిన పనుల గూడి చట్టిలా కలిపినది. రైతుభూముల అమ్ముటకు, పోలీసు సహాయముతో చరాస్థిని జప్తి చేయుటకు జమీందారునికి నిరంకుశహక్కును గూడ యిచ్చినది. ఇక మదరాసు రాష్ట్ర జమీందారీ భూములలో శాశ్వత దారిద్ర్యయము, అసహాయతలు నాట్యమాడుచున్నవని ఆశ్చర్యములేదు రైతు కఠినమైన 'వెట్టి చాకిరి' చేయుటకు బలవంతపరుపబడుచున్నారు.

## ఇక విచారణసంఘములవసరములేదు.

మనకు మనమే బాగుపరచుకొనవలసినదే దప్పక వీరి పనులు. విచారణ సంఘముల వలన మనకు ప్రయోజన ముండదని అనుభవమువలన తెలిసినది ఈసంఘ సభ్యత్వము ప్రభుత్వ ఆదరమును పొంది లాభమును పొందువారికే లభించుచున్నది. వీటివలన ధనవ్యయమేగాని, అధోగతిలో నున్న వాటిని కనుకొనుటకు గాని, సమస్యాపరిష్కార సూచనల గావించుటకు గాని; వీటికి శక్తి చాలకున్నది. దీనికి తోడు జమీందారీ రైతులకు ప్రచారముసాగించుటకు ధనముగాని. కమిటీవారి నిర్ణయముల పోషింపలవచుటకు తగిన పలుకుబడిగాని లేకయున్నది. కావున రైతుకు సహాయము చేయవలెనను సదుద్దేశమును సూచించునట్లు దృక్పదము మారినదేదప్ప కమిషనులను కమిటీలను ధనమును హెచ్చించుట దండగ. గౌరవనీయులు మునుస్వామి నాయుడు మంత్రిగారితో గూడా రెండు దీర్ఘవర్షములు యె. ల్యా. ఆక్టు విచారణా సంఘమునందు సభ్యుడుగానుంటిని. వారియనుగత్తి గాలివానా నొసంగిరి కాని. నేను ప్రజాహితకరమైన దృక్పదము గలిగిన ప్రభుత్వముయింకనూ న్యాయమును జరిగించునను అనుంగలవి శ్వాసముతో ఆ సభ్యత్వమునకు కిరుచుకొని యుంటిని. జమీందారులు, వారివానులు, న్యాయవాదులతో నిండియుండిన ఆ సంఘమునందు సర్. కే. శ్రీనివాస. అయ్యంగారి బిల్లుకంటె కొంత మేలుచేయగలిగితిమి. ప్రస్తుతపు బిల్లు మంచివిషయముల నన్నిటిని యేరిబయట బారవేసి, జమీందారీ రైతును అతిసులభముగ నాశనము చేయగలిగిన ఒక యంత్రమును నిర్మించినది.

## 1931 సం॥పు సవరణా చట్టము

ఇప్పుడు తలపెట్టబడిన బిల్లు జమీందారీ రైతుని కాలే పెనమునుండి నిప్పులోకి తోయుచున్నది. ప్రస్తుతపుఆక్టు అముల్లువిషయములో యేవిధమైన సవరింపుల అనుకూలములను ఒసంగకయే భూస్వామికి యెక్కుడు అధికారముల నొసంగుచున్నది. కావున జమీందారీ రైతు మేల్కాంచి యిట్టివి యేవియు జరుగకుండా చూచుటలో ఆశ్చర్యమేమియు లేదు. యీ బిల్లునందు ముఖ్య ఆక్షేపణీయాంశములలో యీ క్రిందివి కొన్ని (1) ఇప్పుడు 'రెంటు' అనుమాట వ్యాఖ్యానములో అడవుల పుల్లరి, చేలలపై వరుంబడి, చీర్ల పుల్లరి, తీరువజాస్తి భూములపై విధించు యితరవాటరు సెస్సులు, యిమిడియున్నవి. యీ ఆయుధముతో జమీందారు లేక భూస్వాము కిస్తులు లేనిచోట కిస్తులు వసూలుచేయుటకు తమకుండు అధికారముచే యిష్టమువచ్చినట్లు హెచ్చించుటకు దావాలు జప్తులుజరిపి రైతును యీ కిస్తుభారమునకు లోప్పించుటకు వీలగుచున్నది. (2) ఇప్పుడు అమలులోనున్న బిల్లు 'భూమి ఒకపరి రైతుదగుచో యెల్లప్పుడు రైతుదే' అను సిద్ధాంతముపై నెలకొనియున్నది. దీనివలన రైతుకు ఆకుపెన్సీ అక్కరలేనప్పుడు రైతుభూమిని జమీందారు తన భూమిగా మార్చుకొనుటకు అధికారము లేకయున్నది. యిప్పటి సవరణచట్టము. 185-వ సూత్రమునందున్న ఆకుపెన్సీ హక్కులను గూర్చిన పూహలన్నిటిని దుడిలిచేయుటయేగాక రైతుభూమినివుచితముగా స్వంతభూమిగా మార్చుకొనుటకు భూస్వామికి అధికారము నిచ్చుచూ యె. ల్యా. యాక్టుయొక్క ప్రధాన తమ పునాదులను నిర్మూలించుచున్నది. (3) సవరణచట్టము ప్రకారము ఒకరైతు జలాధారమును బాగుపరచుమని కోరుచో ఆ విజ్ఞాపనముతో గూడా రు 200 లు డిపాజిట్ కట్టవలెనుచూ రిపేరుల గూర్చి అడుగుటకు రైతుకు సాధ్యము కాకుండా చేయుచున్నది. రిపేరుల విషయమై జమీందారులకు అలవాటైపోయిన వుపేక్షను, రిపేరులు చేయుటలేదని చాటు జమీందారుల నిరాకరణమును సులభమార్గములలో నిర్మూలించ యత్నించుచున్న మనకు యీ బిల్లు యీ వ్యతిరేక సహాయమును చేయుచున్నది. యింతేగాక రైతు రిపేరులకై వెచ్చించిన ధనమునకై జమీందారునిపై డిక్రీపొంది వాయిదాల మూలమున డిక్రీమొత్తమున వసూలు చేసికొనవచ్చును అనిశాసించి, యీ వుపాహతో రిపేరులకు రైతే కడుగవలయునని బిల్లు సూచించుచున్నది. యిది ఆచరణయోగ్యముగాని పగటిపూటకలగా నాకు స్ఫురించుచున్నది. (4) ఈ బిల్లు "న్యాయమైన సమానమైన అకలదు రెంటును" విపులముగ విశదీకరించుటలేదు. అందుచే ఫలితములో సగము అను ఆర్థిక సూత్రభంగమును ప్రస్తుత పద్ధతిని న్యాయమైన సమానమైన, పద్ధతియని సాగించుటకు సమ్మతించున్నది. దీనివలన వివిధ క్షామ నివారణా సంఘములవారి సూచనల ప్రకారము చేయక రైతుకు

## తిరుత్తని జమీందారీ రైతుల అవసర సభ.

సెప్టెంబరు తే 6 ది సభలో గావింపబడిన తీర్మానములు.

తిరుత్తని జమీందారీ రైతుల అవసరమహాసభలో శ్రీ ఆర్. బి. రామకృష్ణ రాజుగారు, బి. ఏ., బి. యల్. యధ్యక్షతక్రింద ఏకగ్రీవముగా ఇట్లు తీర్మానించబడెను.

1. ఇటీవల జరిగిన సర్వే లోపభూయిష్టమైనదనిన్ని, సక్రమమైనది కాదనిన్ని, అన్యాయమైనదనిన్ని, పక్షపాతముతో కూడినదనిన్ని, అట్టి సర్వే చర్యలు సంపూర్తికాలేదనిన్ని, రయితులు తమ అనంగీకారమును ప్రకటించియుండికూడ, అట్టి సర్వేను రయితులమీద మోపుటకున్ను, ఆ సర్వే ఖర్చులను సర్వే పూర్తియై సర్వేననుసరించి సెటిల్మెంటు కాకమునుపే రయితుల మీద బెట్టుటకున్ను, ఆ సర్వేలో హెచ్చినదని చెప్పబడే విస్తీర్ణము ప్రకారము పన్నులు విధించేటందుకున్ను ఎస్టేటు అధికారులుచేసే ప్రయత్నాలనును గూర్చి యీ మహా సభవారు తీవ్రమైన ఆందోళనపడుచు, ఆ చర్యలను వెంటనే ఉపసంహరించుకోనవలసినదనిన్ని, చట్టప్రకారము సెటిల్మెంటు జరుగుటకు యేర్పాటు చేయవలసినదనిన్ని, యిప్పుడు సర్వేలో గల లోపములను వెంటనే సవరించవలసినదనిన్ని చట్టప్రకారముగాని లేక ప్రత్యేకముగ సమరస పద్ధతినిగాని న్యాయమైనట్టిదియు, ధర్మమైనట్టిదియు, తీర్వలను నిర్ణయించువరకు ఆ సర్వేను ఆచరణలోనికి తీసికొని రాగూడదని యీ మహా సభవారు శ్రీ విచారణకర్తల వారిని ప్రార్థించుచున్నారు.

(2-వ పుట కొఱవ.)

యేమియు మిగుల్చుటలేదు. వ్యవసాయపు ఖర్చులకు తోడ్పడయేచూపుటలేదు; కరువొచ్చిన వెల్లువొచ్చిన దేశస్థితి దుర్భరమైన సంవత్సరములలో శిస్తులలో యెట్టి రెమిషనునుగాని యిచ్చుటలేదు; యీ అనుకూల సూచన 1905 సం॥ రపు బిల్లులో సూచింపబడి సెలక్టుకమిటీవారిచే ఆమోదింపబడెను. (5) రెవిన్యూ కోర్టులయందలి న్యాయవిచారణ చాలా ఆలస్యము గుటయేగాక రైతు భరింపనంత ఖర్చులతో కూడుకొని యున్నది. కావున ఎస్. కె. శ్రీనివాసయ్యంగారి బిల్లు రెవిన్యూకోర్టు అధికారము సివిల్ కోర్టులకు మార్చవలెనని సూచించుట అత్యంతము సమంజసముగా నున్నది. యిట్టిక్లిష్ట సమస్యలను పరిష్కారము చేయుటకుమాత్రము తగినంత న్యాయపరికరములు లేవని అనుభవముచే రుజువైనప్పుడు గూడా యీ విచారణాధికారము రెవిన్యూ కోర్టులకేల యుండవలయును?

(సశేషము.)

2. నిరుకకేటు మిక్కిలి యెక్కువగ నుండినందునను ప్రస్తుతము ధాన్యమునకు ధరలు మిక్కిలి పడిపోవుటవలన రయితుబలము చాల తగ్గిపోయినందువల్లను పాత బాకీలలో అర్థమువంతు 100-కి 50 వంతునైనను తగ్గించుటకు సదుపాయములను వెదకుటకు విచారణను చేయించవలసినదిగా యీ మహాసభవారు శ్రీ విచారణ కర్తల వారిని ప్రార్థించుచున్నారు.

3. సీలి, జమాయి మున్నగు సత్తువ పైర్ల వలన రయితులకే విధమైన వరుంబడి లేనందువల్లను, ఆ సత్తువ పైర్లు యిదివరకే హెచ్చు తీర్వలను విధించబడి పైర్లకు సత్తువగా యుపయోగించబడుచున్నది కాబట్టిన్ని అట్టి పైర్లమీద విధించినట్టి తీర్వలను వెంటనే తొలగించుచు ఉత్తరవులను జారీ చేయించవలసినదనిన్ని యీ మహా సభవారు మరొకమారు శ్రీ విచారణ కర్తలవారికి విన్నవించుచున్నారు.

4. ఎస్టేటు రెవిన్యూఆఫీసరుగారు యిటీవల బంజరు భూములకును సాగుగాని భూములకుగూడ పన్ను విధించి ఆ ప్రకారము రికార్డులను తయారుచేయవలసినదిగా గ్రామ కరణాలకు పంపిన సర్క్యులరు నిరసించుచు, అది న్యాయమైనదనిన్ని, నిరంకుశమైనదనిన్ని, మామూలుకు విరుద్ధమైనదనిన్ని, యీ సభవారభిప్రాయపడుచు దానిని తీవ్రముగా గర్హించుచున్నారు.

మఱియు నా సర్క్యులరును శ్రీ విచారణ కర్తలవారు వెంటనే రద్దుచేయించి ఆ విషయమును గ్రామ కరణాలకు తెలిపించవలసినదనిన్ని, అట్లు చేయనంతట పరిస్థితులు విషమ రూపములను దాల్చి శాంతిని భంగమొనర్చుటయేగాక విషాదకరమగు ఫలితముల నొడగూర్చునని యీ సభవారు తమ నిశ్చితాభిప్రాయమును శ్రీ విచారణ కర్తలవారికి తెలుపుచున్నారు.

5. ప్రస్తుతము ఎస్టేటు రెవెన్యూ ఆఫీసరుగానుండు శ్రీయుత పంగనామాల రామారావుగారు రైతుల కష్టముల నిజస్థితిని గూర్చిన్ని, రయితుల అభిప్రాయ స్వరూపమును గూర్చిన్ని, సత్య స్వరూపాన్ని శ్రీ విచారణకర్తలవారికి తెలుపడములేదని తలంచుటకు బలమైనకారణము లుండుటవల్లను, యిదిగాక గోరుచుట్టుమీద రోకటిపోటువలె సర్వేను వెంటనే రయితులమీద బెట్టుటచేతను లోప భూయిష్టమైన ప్రస్తుతపు సర్వేను సరిజేయించి సెటిల్మెంటు జరుపుటకు వలయు మార్గములను నిరోధించుటచేతను, సత్తువపైర్ల మీద తీర్వల విధింపగూడదని శ్రీ విచారణ కర్తలవారు జారీ చేయించిన ఉత్తరవులను అణచిపెట్టుటచేతను, శ్రీ విచారణ కర్తలవారి యనుమతికూడ లేకనే మామూలుకు విరుద్ధముగ బీటినేలలమీద గూడ పన్ను విధించునటువంటి తీవ్రచర్యలకు గడంగినందునను యింకను ప్రజాకంటకములగు నిట్టి కార్యముల ననేకములు గావించి స్వవచన విఘాతకముగా నమ్మకద్రోహ మొనర్చినందునను పై విషయములను శ్రీ విచారణకర్తలవారి దృష్టికి దెచ్చుచు శ్రీ రామారావుగారు ప్రజల విశ్వాసమును గోల్పోయిరని యిందుమూలముగ నీ మహాసభవారు తీర్మానించుచున్నారు.

6. 1931 సం॥ ఆగష్టునెల 24-వ తేది గల శ్రీ విచారణ కర్తలవారి సానుభూతి సంయుక్తమైన లేఖకు రయితుల కష్టములను త్వరలో విచారించెదమని సందులకును వారికి తమ హృదయ పూర్వకముగు కృతజ్ఞతను దెలుపుచు వారి ప్రత్యుత్తరమున్ను ఆచరణయు ఉండవలసినంత యాశాకరముగ లేవని యభిప్రాయపడుచు, నీలగిరిలోగాని లేక వారికి వీలైన మరెచ్చోటగాని శ్రీ విచారణకర్తలవారికి రాయభారము వెళ్లి రయితుల కడగండ్లను వారికి నివేదించుటకుగాను ఒక రాయభార వర్గమును యీ మహాసభవారు నియమించుచున్నారు.

(సశేషము.)

## నెల్లూరుజిల్లాలో జమీందారీ రైతుల సభలు.

మన్నారుపోలూరు తాలూకా జమీందారీ రైతుల కాన్ఫరెన్సు అక్టోబరు 20 తేది ప్రారంభమున సూళ్ళూరుపేటలో జరుపబడును.

వెంకటగిరి తాలూకా జమీందారీ రైతుల సభ వెంకటగిరిలో జరుపబడును.

గూడూరు తాలూకా జమీందారీ రైతుల సభ నాయుడుపేటలోగాని, మేనకూరులోగాని, జరుపబడును.

మనుబోలు తాలూకా జమీందారీ రైతుల మహాసభ మనుబోలులో జరుపబడును.

తేదులు మొదలగు వివరములు ముందు ప్రకటింపబడును.

నెల్లూరు వేంకటరామానాయుడు,
నె. జి. జ. రై. సంఘ కార్యదర్శి.

## చందాదారులకు విజ్ఞప్తి.

చందాదారులు తాము చెల్లించవలసిన చందా ధనమును వెంటనే మనియార్డరు ద్వారా యీ క్రింది అడ్రసుకు పంపవలెను. వి. పి. పంపిన వృథా కర్చులగును. గాన వెంటనే చందా ధనము నొసగి మాకు సాయపడ ప్రార్థన.

మేనేజరు.

జమీందారీ రైతు

1931 అక్టోబరు నెల తే 3 ది.

శనివారము.

## శిస్తు బాకీఉన్న రిపేరులేల?

—:o:—

"No Representation, No Taxation"

"శిస్తులు కట్టక బాకీబెట్టిన రైతుల జలాధారముల జమీందారు లేల బాగుచేయవలయును?"

—వేంకటగిరి ప్రచురణాధికారి.

నిరంకుశ ప్రభువుల కాలిక్రింద బడి నలుగుచుండిన మధ్యయుగ నికృష్ట ప్రపంచమునకు ప్రజాస్వామ్య ఉషోదయమైనప్పుడు కొన్ని మహత్తర ఆదర్శములు సూత్రములు ప్రభవించి నేటివరకు గౌరవముతో పాలింపబడు చున్నవి. ఐరిషు స్వాతంత్ర్య సమరమున ఐరిషు వారికి బ్రిటిషు పార్లమెంటులో తగిన ప్రాతినిధ్యము నొసంగనందున ప్రజా ప్రాతినిధ్యము మూలమున ప్రజకు బాధ్యత వహింపని ప్రభుత్వమునకు శిస్తుల నొసంగమని తిరుగుబాటు చేసిరి. నాడు మొదలు "ప్రాతినిధ్యము లేనిదే శిస్తులేదు" అను బాధ్యతకు మూలకందమైన ఒక సూత్రము ప్రజాస్వామ్య నౌకకు చుక్కాని అయినది. కర్చులకు ధనము చాలక ప్రజాభిప్రాయమునకు భిన్నముగ పార్లమెంటును త్యజీకరించిన ఇంగ్లీషురాజు మొదటి చార్లెసుకు హ్యాంప్‌డన్ అను స్వాతంత్ర్య ప్రియుడు "షిప్‌మనీ" అను పేరు సుంకమును కట్టక తిరుగుబాటు జేసి ఇప్పటి సత్యాగ్రహాద్యమ కళలుగల ఒక వినూత్న ఉద్యమమునకు ప్రాతిపదికైనాడు. నిన్న మొన్న పోలెండులో పిల్‌సడ్‌స్కీ అను నిరంకుశాధికారి పార్లమెంటును బలవంతముగ అంత మొందించి కొంతకాలము పాలించినను చివరకు ప్రజాభిప్రాయమునకు లొంగవలసిన వాడైనాడు.

నేడు మన దేశమునందు స్వదేశ సంస్థానములలో పెద్దవి చాల ప్రజలకు బాధ్యత వహించి పాలించుటకు శాసన సభల నెలకొల్పినవి. నైజాము, మైసూరు రాజ్యములందు ప్రజాప్రతినిధి సభలందు తీర్మానానుగుణ్యముగనే శిస్తు వసూలు వ్యయములు జరుగుచున్నవి; ప్రజలు యిచ్చుధనములో ఒక్క దమ్మిడీయైననూ వారి యిష్టము లేనిదే వ్యయ పరుప రాదనునది సుస్థాపిత సమ్యగ్వ్యాపిత సూత్రము నేడు. వర్కుబడిలో నూరింట డెబ్బది ప్రజల డబ్బును స్వంతమునకు ఉపయోగ పరచుకొను జామనగర సంస్థానము తీవ్రాందోళనమునకు పాలగుచున్నది. ఇక తమకు సంస్థానముల అంతస్థు రావలయునని భగీరథ యత్నముల గావించు జమీందారులకు మాత్రము ఇదెట్లు అన్వయింపకుండును? వచ్చు వరుంబడి అంతయు స్వధనమనియు, ఇష్టము వచ్చినట్లు తగులబెట్ట వచ్చుననియు జమీందారులు వాదము చేయుట యీ దినములకు గిట్టనిది; పైన ప్రజలు సహించనిది. పాలనమునందు ప్రజాభిప్రాయపు పొలకువనే యెరుంగని జమీందారులకు మాత్రము రైతులు బానిసలు కావలయునా?

కర్చుల విషయమై గొల్లపల్లి రాజాగారు ఒక నవ్వుల వాదమును లేవదీయు చున్నారు. ఇండియా ప్రభుత్వము రాబడిలో 40 కోట్లు రూపాయలను విదేశములకు పంపుచున్నది. కాని జమీందారులు ఏవిధముగ కర్చుపెట్టినను మనవారికే, మనదేశమునందే కర్చు అగుచున్నదను చున్నారు. సెబాస్! భోగపరత్వములో, విషయ లౌల్యములో వెచ్చించిన ధనము మన దేశీయులకే సంపూర్ణముగా జెందుచున్నదని గాబోలు రాజాగార్ల హృదయము. ఇది జలాధారములు సరిలేక బాధపడు రైతుకెట్లు తృప్తిని గూర్చును?

వేంకటగిరి ప్రచురణ శాఖాధికారి శిస్తుల చెల్లింపక బాకీబడియున్న రైతులకు మేలుగా చెరువులనేల బాగు చేయించ వలయునని సవాలు చేయుచున్నాడు. చట్టమునందు రిపేరులకుగా శిస్తులో నాల్గవభాగమును నిలుపుకొను హక్కు గలిగిన రైతు రైతులకై దమ్మిడీ సెలవు జేయని జమీందారుని కేల శిస్తు చెల్లించవలయును? వీరి సూత్రానుగుణ్యమున అసలు రైతు శిస్తు చెల్లింపలేని స్థితికి వచ్చుటకు బాధ్యులెవరు? జలాధారములు చెడి నీరులేక, పైరులేక తిండిలేక మాడు రైతు శిస్తు నెక్కడ నుండి త్రవ్వుకొని వచ్చును. మొదట నుండి తగిన రిపేరుల చేయించి గ్రామముల మంచి స్థితికి గొనివచ్చి యుండిన రైతు దరిద్రుడుగాడు. శిస్తు బాకీలో నిలువడు. భూస్వాములకు కర్చులకు ధనము పుష్కలముగా నుండెడిది. ఇప్పుడైనను సమయము మించిపోలేదు. హృదయ శూన్యముగ రైతును కోర్టుకీడ్చుట మాని జమీందారులు రైతు దారిద్ర్యమునకు బాధ్యత వహించకుండునట్లు మెలగుట ఇరు పక్షములకు శ్రేయోదాయకము. లేనిచో ప్రచురణాధికారి వాదమునే ప్రజావాదము చేసినవారగుదురు.

---

## ప్రపంచ బంగారు.

నేడు అమెరికా సంయుక్త రాష్ట్రములలో 50,000 లక్షల డాలర్ల బంగారు నాణ్యములు గలవు. అందు 3,500 లక్షలు చలామణిలో మారుచున్నవి. ఫ్రాంసులో 22,950 లక్షల బంగారు డాలర్లు (అమెరికా బంగారు నాణ్యములు) గలవు. రెండు దేశములలో గత మూడు నెలలలో 2,770 డాలర్లు ఎక్కువ చేరినవి. ఇక ప్రపంచములో గల బంగారంతా 1,20,000 లక్షల డాలర్లు. ఈ దేశములే ప్రపంచబంగారములో నూటికి 60 పాళ్లు కలిగియున్నవి. అమెరికావారు గత వారములో ఫ్రాంసుకు 1,64,00,000 డాలర్లు; 53,90,000 డాలర్లు, స్విట్జర్లాండుకు, 10,25,00 డాలర్లు హాలండుకు పంపినది.

—-—

# చేనిగుంట గ్రామ రైతుల దురవస్థ.

### శిస్తు వసూలులో జులుం.

వెంకటగిరి సంస్థానం పోలూరు తాలూకా చేనిగుంట గ్రామం స్న 1312 ఫసలీ వర్కు అమానీగాయుండి స్న 1313 ఫసలీలో యకరం 1కి రు 8-6½-5-4 రూపాయల రేట్లతో 4 తరములుగా పట్టా బందీ చేసినారు. స్న 1323 ఫసలీలో రయితుల నందరిని వెంకటగిరికి సమావేశ పరచి మీ చెర్వులు బాగుచేయిస్తాము, పాములకాల్వ నదికి బోడకల్లు కట్టించి మీ చెర్వులకు చాలినంత నీటి వసతి కలుగచేస్తామని కీర్తిశేషులయిన మహారాజాగారు రు 10-9-8-7 రూపాయల రేట్లతో పట్టాయిస్తూ ధాన్య ధరలు హెచ్చుగా నున్నవనియు నగరివారికి నీటి సదుపాయములు కల్పించుటకు చాలా డబ్బు కావలెననియు చెప్పి మమ్ముల సమాధానపరచి యీ హెచ్చు రేట్లతో పట్టాలు యిచ్చినారు. మా హంసాయిగా వుండు గొల్లగుంట గ్రామానకున్ను అదే మాటలతో అదే రేటులతో పట్టాలు యిచ్చినారు. యీ రెండు గ్రామాముల చుట్టు కాళంగి నది, పాములకాల్వ నది పారు గ్రామాదులు. రు 5-4-3-2 రూపాయల రేట్లతోనున్న మాకు పశ్చిమం దక్షిణం తిరుపతి దేవస్థానం వారు యింతకన్న తగ్గు రేట్లతోనున్న పట్టాలు యిచ్చియున్నారు మాకు హెచ్చు చేసినందుకు వారు చెప్పిన వాగ్దానముల నెరవేర్చకనే వారు కీర్తిశేషు లయినారు.

### హెచ్చింపబడిన శిస్తు భారము.

మొదట సర్వే కానందున హెచ్చు భూములు యున్నందుననున్ను, ధరలు బాగా వున్నందుననున్ను రయితులకు జాస్తి కష్టమని తోచలేదు. యిప్పుడన్ననో శిస్తు రు 100కి రు 150 రూపాయలుకు పెరిగినది. యింతటితో తృప్తి చెందక ములుం యకరం 1కి రు 6 మొ. రు 9 ల వరకు చెర్వాధారంతో యిరుగార్లకు రేట్లు నిర్ణయించియుండినారు. ఆ భూమిలో వరి పైరు పెట్టితే వరి తీర్వ అని హెచ్చు రేట్లు కట్టి దావాలు చేసియున్నారు. ఆ దావాలు హైకోర్టులో విచారణలో నున్నవి. చెర్వులు అప్పుడప్పుడు రిపేర్లు చక్కగా చేయుచున్న రోజులలోకూడా వరి తీర్వ అనేవది యెరుగము. యిప్పుడు చెర్వులు అబందరలయి చాల హీనస్థితిలో వుండి వర్షము లెరుగని కాలములో మొదటి కారు పయిరే యెండిపోవుచుండ యీ కాలమును నమ్మి, యీ చెరువులను నమ్మి తోట పయిర్లు రెండు కార్లు సాగించుటకు వీలవునా? వరితీర్వ యెందుకు చెల్లించేది అని అడిగితే వరిపైరు పెట్టుకుంటే వరికి నీళ్ళు, తిరిగి రెండవ కారు తోట పయిర్లు పెట్టుకుంటే అందుకు నీళ్ళు కావలెను గదా! అందుకొరకు వరితీర్వ చెల్లించవలయునట! చెర్వులు బాగుపరచి నీటి వసతింబడిని చూపి అడిగినను న్యాయమని అనిపించుకొనును. యిట్టి కష్టములు అనేకములు పడుచూ రయితు వెంకటగిరికి పోయి రాజుల ఎదుట కీర్తిశేషులయిన మహారాజాగారు చేసిన వాగ్దానము ప్రకారం మా చెర్వులకు నీటి వసతి కల్పించవలసినది. లేనియెడల స్న 1313 ఫసలి రేటు అయినా వేయవలసినదని మొరపెట్టుకున్నను మా మొర అరణ్యరోదనమైనది.

### అనుకూలమైన నదికి అనకట్ట కట్టింపకుండుట.

ఆ తర్వాత మా గ్రామ యల్ల సరిహద్దున సదా ప్రవహించి వృధాగా సముద్రము పాలగుచున్న కలిచేటి కాల్వకు అడ్డముగా మట్టికట్ట బోయించుకొని కాల్వ పట్టా భూమిలో త్రవ్వుకొని స్న 1335 ఫసలీలో మా భూములకు నీళ్ళు పారించుకున్నాము. ఆ సంవత్సరం అన్ని గ్రామాదులు నష్టపోయినను సదరు కాల్వ నీటి ఆధారముతో యెండిపోక మాకు పండినది. ఆవల ఆ కాల్వకు అడ్డముగా కొద్ది ఖర్చుతో బోడకల్లు కట్టించవలసినదనియు పట్టా భూమిలో త్రవ్విన కాలువను సబ్ డివిజన్ పెట్టించవలసినదనియు అనేక మహజర్లు యిచ్చుకొనగా అప్పుడు యింజనీయరుగా నుండిన శ్రీ గణపతయ్యరు గారు దయచేసి యీ పని ముఖ్యముగా చేయించవలసినదనియు అవసరమనియు కొద్ది ఖర్చుతో వక డెల్టా నియమించవచ్చుననియు త్వరలో చేయిస్తామనియు శలవిచ్చి యింతవరకు యే పనిన్ని చేయలేదు. కాల్వ సబ్ డివిజన్ పెట్టించిన యెడల రయితులయినా మట్టికట్ట అప్పుడప్పుడు కాల్వలో నీళ్ళు తగ్గినపుడంతయూ దవాకు నూరు రూపాయల వరకు డబ్బుగాని లేక అమిజీల మూలకముగాకాని పోసుకొనుటకు అయినా వీలు యుండును. అదీ చేయుటకు యిష్టపడ లేదు. ఆవల యీ రయితులు చేయున దేమున్నది?

### దుర్భర దృశ్యము.

పన్నుల భారము పడలేక అల్లాడుచున్నాము. భూములు కేవలం నిస్సారమైన చవిటి భూములు. పంటలా యకరం 1కి అయిదు తూములకు మించి పండదు. యిట్టి పంటలు పండించుకొని పండిన ధాన్యమంతయూ విక్రయించినను శిస్తులకు చాలి చాలదు. దీనికితోడు అధికదురవస్థ. నీటి వసతింబన్ను వున్నయెడల సగం భూమికి వున్న యెరువునంతెనూ పోసుకొని తక్కిన సగం భూమికి పచ్చి యెరువుల వుపయోగపడు నీలి, జనుము వగైరా పయిర్లు వేసి సకాలములో నీళ్ళు పెట్టి దున్ని వరి నాటుటయో చల్లుటయో యీ పనులు చేయుటవల్ల రయితుకు వ్యవసాయ ఖర్చులు జాస్తీ లేక భూమికి మంచి సత్తువలు కల్గించుకొని ఎక్కువ పంట పండించుకొనుటకు వీలుగా నుండును. అట్టి వసతి కల్గ శిస్తు చాలా హీనముగా యుండు డెల్టా రయితులే నష్టమని గోల పెట్టుచుండ నాన్ డెల్టా రయితులమగు మేము యెట్లు బాగుపడగలము? మాకు భగవంతుడు కల్పించిన నదులు సమీపములో యుండిన్ని వాటిని వుపయోగించుకొను భాగ్యము మాకు లభించనందున యీ బీదల దౌర్భాగ్యమే గదా. మీరు అదృష్టవంతులైనచో మాకు అతి సమీపములో అతి సులభముగా చెర్వులకు భూములకు పారునంతటి నీటిని కనులార మా రాజాగారు కారులలోనుండి చూచుచు యింత వుపేక్షతో నుందురా? యిట్టి నీటి వసతి గవర్నమెంటువారికి తిరుమల తిరుపతి దేవస్థానం వారికి కలిగియుండిన వారు చేయక వూరక వుందురా?

### శిస్తు వసూలులో జులుం.

శిస్తు వసూలును గురించి కొంతమంది క్రొత్త అఫీసర్లను నియమించినారు. వారు వారి క్రింది వుద్యోగస్థులకు కఠినపు త్తర్వులు పంపుచూ వసూలు జాస్తి చేసి మెహనతు పొందవలెననియూ ఫస్టుగ్రేడు సెకండుగ్రేడు తర్డుగ్రేడు లనియు ఆఫీసర్లకు పేర్లు నియమించుచూ ఆడర్లు ప్యాసు చేసినారు. తనపొట్టమాత్రం చల్లగా కాపాడుకొనుచూ బీదలకడుపు మండించి, దోచుకొను నిరంకుశులగు వుద్యోగులు, [illegible]

పై సంవత్సరమునకు విత్తనములక్కు పెట్టు బళ్లకులేక దీనికై అప్పుయిచ్చు వారులేక, రైతులు గింజకి ముఖంవాచి తమలపాకు తోడిమ అయినను సంపాయించుకోలేని స్థితిలో, అల్లాడుచుండు యీలాంటి కాలకపు రోజులలో యీ రైతులగోడు చెప్పుకున్నను వినక మా వీపులపై స్వారీచేయుచూ అవరాని మాటలాడుచూ నోరులేని పశువులను రోజాలీన్కునిపోయి రచ్చవద్ద మొరటిమొండలో నిల్వబెట్టి వాటికి నీళ్లు ఆహారములేక అంభో అని అరచుచుండ యీరైతు మెట్లుగంజి త్రాగగలడు? పండిన ధాన్యమంతయు పుస్తెపూసయు విక్రయించి కట్టినను బాకీతీరకపోయెను. యిట్లాంటి అవస్థలు అమర్యాదలు పడుచుండు సమయముననే డిక్రీలు అములు జరుపడం, తెల్లవారునరికి యమకింకరులవలె యింటి వాకిట నిలబడి జప్తీలు చేయుచుందురు. కన్నబిడ్డలు కూటికిలేక ఆకటికి అలమట చెందుచుండినను నిరక్షర కుక్షులగు అధికార్లు కొంచమైనను కనికరములేక గాయికసాయివాండవలె, అతినీచముగా లేశమని దయలేక అసహ్యకరముగా దుర్భాషలాడినను దౌర్భాగ్యుడగు యీ రైతు సహించుకుని వుండవలెను. లేక,కడుపుమండి వకమాట జారినచో వానితిప్పలు దైవమునకే యెరుక. యిట్లు రైతులను కూకటి వ్రేళ్లతోలాగి పీల్చి పిప్పిచేయుచున్నారు. యిట్టి చండ శాసనముక్రింద యేరైతు కోలుకొనగలడు. రు 100-120 రూపాయలధర పుట్టికి వున్నప్పుడుకూడా యింతకంటే జాస్తివసూలులేదు. రెండింతలుజాస్తిగా వసూలు పెరచుకున్నను యిప్పటికి వసూలు ఆపలేదు. రైల్వేకంపెనీ మొదలు అన్నిడిపార్టుమెంటులు లోటుపడినను శిస్తువసూలు డిక్రీవసూళ్లలో మనవారే ముందంజవేశినారు. మా కష్టములా అపారములు, భూములా నిస్సారములైన చవిటిభూములు, పంటలా చాలాహీనము, ధరలా అతిచౌకబేరము. భూములాకొనువాడు మచ్చునకైనా దొరకడు. చెర్వుకట్టలా చాలాబలహీనము, భూములావోడులు కట్టులా అబందరకేట్లు, మా హంపాయి గ్రామాదుల కేట్లకంటే రెండింతలధనము. కొంపలా, కసువులేదు. కట్టనా, బట్టలేదు. తినినా తిండిలేదు. దున్నినా యెద్దులేదు. రుణములా అధికము. యిక రైతు జీవించుటెట్లో, యెంతదుర్దశయు, యెంతపిచినారితనము.

---

## చీనా పునర్నిర్మాణము.

30 కోట్ల యకరములు సాగు క్రిందకు గొని రానుందుట.

చైనాదేశ చరిత్ర 4000 సంవత్సరములకు ముందే నాగరికముతో ప్రకాశించినది. కాగితము మొదలగు సామగ్రి వీరి ప్రాచీన గ్రంథములందు పేర్కొనబడియున్నవి. వీరు షుమారు మన భారతావని అంత విస్తీర్ణముగల తమ దేశము చుట్టు ఒక గోడను నిర్మించుకొన్నారు. వీరందరు బౌద్ధులు. కాని క్రమేణా దీని నాగరిక సభ్యతలు భిలములై పోయినవి. యుద్ధపిద్దలు దేశమును పంచుకొని శాంతి చవి జూపక అంతః కలహములతో ప్రజను తుపానలో పక్షులవలె జేసినారు. 20 ఏండ్లనాడు డాక్టరు సన్‌యేట్‌సేన్ దేశమున జాతీయ బీజముల జల్లినాడు. మన కాంగ్రెసు సంస్థవంటి దానిని కేమింగ్‌టాంగ్ అను దానిని నెలకొల్పి దేశమునకు ఒక ప్రచండ శక్తిని గూర్చినాడు. వీరి మరణానంతరము దేశమున దైవగణ్యులుగా ఆరాధింపబడుచున్నారు. తరువాత చాంగ్ యేషేక్ అను సేనాని జాతీయ నాయకుడై దక్షిణమున క్యాంటన్ రాజధానిగా ఒక రాజ్యమును నెలకొల్పినాడు. క్రమేణా జాతీయవాదులతో ఒక భూరి సైన్యమును గూర్చుకొని ఉత్తరదేశముపై దాడివెడలి జయపరంపరను బొందుచూ చిన్న చిన్న రాజుల అణచుచు దేశమునంతయు స్వాధీనపరచుకొని ప్రజాస్వామ్యము స్థాపించి తా సర్వాధ్యక్షుడైనాడు. జాతీయప్రభుత్వమునకు చివర లొంగినది మంచూరియా రాజ్యం. అదిమొదలు చేసిన స్వల్ప విప్లవముల అణచుచు యిప్పటికి శాంతి భద్రల నెలకొల్పినారు.

### గొప్పనిర్మాణ కార్యక్రమము.

ఇప్పుడు దేశమునకు సర్వతోముఖాభివృద్ధిని గూర్చను పది సంవత్సరములలో పూర్తికాగల ఒక గొప్ప నిర్మాణ కార్యక్రమమును నిర్ణయించి క్రియకు కడంగనున్నారు. మొదట యీ మాదిరి కార్యక్రమమును ఐదేండ్లపని (Fiue year plan) అని రష్యా ప్రారంభించినది. అచట ఇది ముగియనున్నది. వెంటనే మరియొక ఐదేండ్ల పనిని ప్రారంభింతురట! యీ ఐదేండ్లలో రష్యా నమ్మటకు వీలులేనంత అభివృద్ధిని బొందినది. ప్రతివ్యక్తి చదువు. ప్రతిగ్రామమునకు విద్యుచ్ఛక్తి పాఠశాల, నర్తనశాల, గ్రంథాలయము, ప్రతివానికిని ఆరోగ్యవంతమైన నివాస గృహము. ఇంకను సైబీరియాను టర్కీస్థానను ఒక పెద్ద అయోమార్గముతో కలిపినారు. దీనివలన సైబీరియా గోధుమ టర్కీ కలప దేశమంతా ప్రాకింది. ఇట్లు సర్వవిధములైన అభివృద్ధుల గూర్చినది. అమెరికా 20 ఏండ్ల ప్లాను వేసుకొన్నది. ఇటలీ ఇట్లే నిర్ణయించుకొన్నది.

### చైనా పదేండ్ల ప్లాను.

చీనా జాతీయ ప్రభుత్వమువారు ఒక గొప్పప్లానును ప్రారంభించిరి. ధనికులు గూడ ఇందు విశేష సహాయమును జేయుచున్నారు. అందు కొన్ని ముఖ్య విషయములు.

త్వరలో క్రొత్త ప్రాజెక్టు నిర్మించి 30 కోట్ల యకరముల భూమిని వ్యవసాయము క్రిందకు గొనివత్తురు.

రాకపోకలు వ్యాపారము సాగుటకు బాటలు, రైల్వే మొదలగువాటిని శాఖోపశాఖలు నిర్మించుట.

అసంఖ్యాకులయిన మిల్లుల పరిశ్రామికాలయముల నిర్మించి దేశమునకు పారిశ్రామిక సౌభాగ్యమును గూర్చుట.

తీరములందు పట్టణములకు నౌకాశ్రయముల గట్టుట.

(7-వ పుట చూడుము.)

# వెంకటగిరి ప్రచురణ శాఖాధికారి వ్రాతలు.

జరిగేసంగతులు దాచి యథార్థము మరపించే వ్రాత ముక్కలు.

వెంకటగిరి సంస్థాన రయితులు తమ స్థితిని బాగుచేసుకొని జమీందారుని పాలనము వలన కలిగే దుర్భర కష్టముల నివారించుకొనను జరుపుచున్న [illegible] తీవ్ర ప్రచార ఫలితముగా యిప్పుడు ఆ సమయానికి పుట్టిన ఒక ప్రచురణ శాఖాధికారి జరిగిన సంపూర్ణ విషయములో సహస్రభాగమునకు విపరీతార్థమును కలుగునట్లు ఒక లేఖను "స్వరాజ్య"లో ప్రకటించుట ఒక విధముగ జూచిన శుభచిహ్నమే! ప్రజాభిప్రాయమును లోకమునే లెక్కింపక భోగపరతంత్రతలో తీరని ప్రభుత్వమందముగా కలిగిన నిరంకుశ ప్రభువులు పనిచేయుచున్ననూ చేసినట్లు లోకము

(6 వ పుట తరువాయి)

50 లక్షల ఖర్చు పవనుగల 80 లక్షల టన్నుల మోయుగల వ్యాపారమునకు తగిన స్టీమర్ల నిర్మాణము.

దీనికిగా సంవత్సరమునకు 20 కోట్ల టన్నుల రాక్షసి బొగ్గును, కోట్ల 20 లక్షల టన్నుల ఇనుమును ఉత్పత్తిచేయుట.

వీటికి కావలసిన యంత్రసామగ్రి 120 కోట్ల రూపాయలగును.

పనివారిని తయారు చేయుటకు ఒక పెద్ద యంత్రాలయమును 250 ఎకరముల చోటులో నాక్ కింగ్ పట్టణమున నిర్మించుచున్నారు.

విద్యనభ్యసించుటకు అనేక వేల విద్యార్థులు యూరపు ఖండమునకు పంపబడిరి. విదేశీయులనివారి సహాయమును కూడ పొందుదురు.

ఈ ప్లానును ఒక కమిటీ పరీక్షించుచున్నది. పరిశీలన కాగానే ప్రభుత్వము సమ్మతించి పని ప్రారంభింపబడును. దీని వలన ఇంగ్లండు. అమెరికా మొదలగు దేశముల చైనాతోడి వ్యాపారము మొదలంట కృశించిపోవును.

---

నకు తెలుప జూచుట రయితు సంఘ కృషి ఫలితమే గదా?

ఆచార్య రంగాగారి [illegible] సంఘము.

వ్రాతకాడు తెలిసియు దురుద్దేశ్యముతో రంగనాయకుల సంఘము స్వయం నిర్మితమనుట హాస్యాస్పదము అగును. రయితు ఆశయములకు కేవలము శత్రుతుల్యులగు జమీందారులు ప్రజల కోరిక మీదనే శాసన సభలకు పోవుచున్నామని స్వయంకల్పిత ప్రజాభిప్రాయముల వెల్లడించువారికి సర్వము స్వయం నిర్మితముగ దోచుటలో వింత లేదు! మే నెలలో అల్లూరులో సమావేశమైన మండల రయితు సభలో గావించబడిన తీర్మానానుగుణ్యముగ యీ సంఘము పుట్టినది. కొంత పనిని సాగించినది. ఇంకనూ కృషిని పరిపూర్తి నొందించ లేదు. ఈ యథార్థమెరిగి అన్యవ్రాతలు వ్రాయుట ప్రచురణాధికారి తన విధి పాలనమునకు గూర్చుకొన్న సత్కీర్తి.

### పోలూరు తాలూకా పాలనము.

పోలూరు తాలూకాలో 64 గ్రామములున్నవి. సాలుకు షుమారు రు 16000 రెవిన్యూ. ఇందు 30 గ్రామములు కాళిందీనది పాయదల క్రింద నున్నవి. ఇవి షుమారు రు 60 వేల రూపాయల రెవిన్యూను గూర్చుచున్నవి. రంగనాయకుల సంఘము కాళిందీనది క్రింది 17 గ్రామాల రయితుల విచారణ సల్పి అచట మాత్రము గత 20 ఏండ్లుగా ఏ రిపేరుగాని జరుగలేదనిరి. ఇది స్వచ్ఛమైన యథార్థము.

### ఒక చెరువుకు రు 400 రిపేరు.

ప్రచురణాధికారి కోటపోలూరు చెరువు రిపేరులకు రు 400 వెచ్చించినట్లు వ్రాయుచున్నారు ఇది నిజముగా భాగ్యమే! సాలుకు 15 వేల రెవిన్యూను తెచ్చు ఆయకట్టు క్రింద సంపాదించుచు యిప్పటికి 4, 5 వేల రూపాయల రిపేరుల గోరు యీ పెద్ద చెరువుకు 20 ఏండ్లకుగా రు 400 ఖర్చు పెట్టుట యన పాఠకులే అర్థము చేసుకొనగలరు. ఇదిగాక అప్పుడు గ్రామస్థులందరు రిపేరు చేయనిదే శిస్తులివ్వమని తిరుగబడి దీనిని చేయించుకొనిరి. ఈ గుప్త సత్యాగ్రహ ఫలితమును సంస్థానపు ఉదారతకు ముడిబెట్టుట సాహసము.

### నాలుగేండ్లకు 27 వేల రూపాయల రిపేర్లు.

పోలూరు తాలూకాలో 64 గ్రామములకు 1927-30 వరకు నాలుగేండ్లకు 27 వేల రూపాయల రిపేర్లు చేయించినట్లు వ్రాయుచున్నారు. అనగా గ్రామమునకు సాలుకు షుమారు రు 100. ఇది సముద్రములో కలిపిన ఇంగువ. ఒక చెరువు కట్టపై నీళ్లు పొర్లుతుంటే వేసిన పది కట్టల మట్టి, గండిపడునని వేసిన ఐదు తట్టలమట్టి మొదలగు అర్జంటు రిపేరులకు పెట్టిన చిల్లర డబ్బును రిపేర్లకు అనుట సత్యదూరము. ఇట్లుగాక దీనిలో సక్రమముగ చేయించిన కొన్ని చెరువులైనా బాగుపడి యుండును.

### 20 ఏండ్ల లెక్కల చూపుడు.

పోలూరు తాలూకాలో గత ఇరవై ఏండ్లుగా రిపేర్లకుగా సంస్థానము ఎంత ఖర్చు పెట్టినదో లెక్కలు ప్రకటించిన రంగము బయట పడగలదు. యీ 27 వేలు యీ 20 ఏండ్లకే అయి యుండవచ్చును. షుమారు 32 లక్షల రెవిన్యూను వసూలు జేసికొని 28 వేలు అవసర మరమ్మత్తులకు ఖర్చు జేసితిమని పనిచెడి ఒక అధికారి పూని వ్రాసినంతనే తృప్తి పడువారు కారు. 1916 లో ప్రస్తుత రాజాగారి పాలనములో ప్రారంభమైన కోర్టు వ్యాజ్యములకు ఎంత పట్టినదో ప్రకటించుట కూడ సంస్థాన ధర్మము. ఈ ఖర్చులో సగము రిపేర్లకు పెట్టిన జమీను, రయితులు బాగుపడి యుందురు. ఈ అనవసర కోర్టు తగాదాలమే గదా రయితులను పిప్పి చేయుచున్నది.

### కాళింది కాలువ.

ఈ కాళింది కాలువ వలన 30 గ్రామములకు పారుదల జరుగుచున్నవి. ఈ కాలువ గత సంవత్సరములో గండి పడినది. సంస్థానము ఉపేక్షించుట చే గ్రామస్థులే 4 మాసములు గండిని పూడ్చగా అది కొట్టుకొని పోయినది. మొదటనే సంస్థానం యీ పనికి పూనుకొనిన షుమారు రు 2000 వెచ్చించి యుండిన యీ సంవత్సరము

రయితులకు కలిగిన 50 వేల రూపాయలు నష్టము సంభవించి యుండదు. దీని వలన సస్యశ్యామలముగా నుండవలసిన భూమి నేడు బీడుగా నున్నది. ఈ నష్టమునకై ఆ గ్రామముల రయితులు రాజాగారిపై దావా చేయవలయునని యూహించు చున్నట్లు మాకు తెలియుచున్నది.

ఇక జరిగిన రు 400 పని సంగతి వినండి. కంట్రాక్టరు నాయుడుగారు కూలీల మాట్లాడి పనికి దింపగానే గండి దగ్గర ఒక దినము పనిచేసి కూలి గిట్టదని పని మానివేసి వెళ్లిపోయిరి. నాయుడుగారు కాలువపైన చిల్లర పనులు 400 రూపాయలకు చేయించిరి. వెల్లువకు వేసిన పది గట్టల మట్టి సముద్రము చేరినది. నాయుడుగారి బిల్లులో ఇంకనూ రు 200 లు వసూలు కావలసి యున్నదట. గిట్టని కేట్లకు తోడు సకాలములో బిల్లులనైనా చెల్లించనియెడల సంస్థానమునకు కంట్రాక్టర్లు ఎట్లు దొరకగలరు.

ఇక క్రొత్త కాలువకు అగ్రహారీకుల తో మాట్లాడుటకు శ్రమదీసికొను చున్నారట! ఇది అప్పటమైన అబద్ధము. అడిగీ అడగకముందే అగ్రహారమును శాశ్వత కౌలుకు తీసికొనినవారు రు 500 లకు కాలువకు కావలసిన భూమిని యిచ్చుటకు సమ్మతించిరి. అగ్రహారీకులు అడ్డం కుల పెట్టగా కౌలుదారులే సరిజేసికొనిరి. కాలువ పని ప్రారంభమైనది. కానీ కౌలుదారుల కియ్యవలసిన పైకము వారు సంస్థానమునకుండే యితర బాకీ డిక్రీలలో చెల్లువేసికొనుటకు సమ్మతించినను వారికి తగిన రసీదులివ్వక కష్టపెట్టు చున్నారు అసలు అశ్రద్ధచేయుటచే యీ గండి, రయితులకు యీ అపారనష్టము కలిగించి యుండదని మరల మనవి చేయుచున్నాము

ఇక శిస్తు వసూలులో జులుం.

రయితులు శిస్తు బాకీలు చాలా వున్నవనియు, దయజూపి వారిని వేధించుటలేదనియు, శిస్తులు గట్టనివారికి రిపేరులేల అని ధర్మపన్నాల చదువుచున్నాడు ప్రచురణ కర్త. అసలు రయిత యొక్క యీ బీద స్థితికి జమీందారుని నిర్లక్ష్యము, సహాయ శూన్యతలే గదా కారణము. జమీను స్థితి బాగుండిన రయితు లెందుకు దరిద్రులగుదురు. శిస్తు బాకీలేల నిలుచును? గవర్నమెంటు గ్రామాల స్థితి ఇందుకు తార్కాణం గాదా? ఈ నష్టమును రయితుకు జమీందారే అచ్చవలసి యుండును. వారి వాదము ప్రకారమే రిపేరులు చేయించని భూస్వామికి రయితు శిస్తు లేల చెల్లించవలయును. సాలుకు 18 లక్షల వసూలు జేసికొని స్వంత దుబారాలకు కర్చుబెట్టు వెంకటగిరివారు రయితులకుగా ఎంత కర్చు బెట్టుచున్నారో లెక్కలు ప్రకటించిన లోకోపకారమగును. అవగిందంటె రయితులకుగా కర్చుబెట్టని వీరికి రైతేల శిస్తు లివ్వవలయును? ఈ వాదమునకు రెండు వాదములున్నవి. కావున ఉపయోగమున సెలువకవ ఉండవలయును. దయామయులైనచో కోర్టుల కీడ్చి రయితును బాధించుటేల? పరమపదించిన రాజాగారి వలె కోర్టుల జోలికి పోక రయితు దగ్గర సౌమ్యముగా శిస్తు లాగుకొనగూడదా? ఇంతకూ జమీను మంచి స్థితిలో నుండిన వీటి అన్నిటికి అవసరమే ఉండదు.

కార్యదర్శి,

నెల్లూరుజిల్లా జమీందారి రయితు సంఘము.

దర్శిడివిజనులో కిస్తీ వసూలులో క్రమభంగము.

రైతుల కష్టములు-తిలకువ్యాస గ్రంథాలయమువారి ప్రచారము.

మన దేశమునందంతటను కిస్తీ వసూలు రైతు తాను కష్టించి పండించిన ఫలితమును చేతికిదీసికొన్న తరువాతనే ప్రారంభింపబడుచున్నది! మరియు ఫిబ్రవరి మొదలు నాలుగు మాస వాయిదాలలో సమ భాగములుగా శిస్తు వసూలు చేయబడుచున్నది. ఇట్లుండ వెంకటగిరి సంస్థానం దర్శి పొదిలి డివిజనులలో మాత్రము యీ కిస్తీ వసూలు క్రమభంగమై యుండి రయితులకు అత్యంత కష్టముల గలిగించుచున్నది. ఇచట కిస్తీ ఇట్లు మూడు వాయిదాలలో వసూలు చేయబడుచున్నవి.

| | | | |
|---|---|---|---|
| మొదటి వాయిదా | ఆగస్టు తే 15 ది | రూ.లో. | 0-1-0 |
| రెండవ ,, | అక్టోబరు 30 | ,, | 0-10-0 |
| మూడవ ,, | డిసెంబరు 30 | ,, | 0-5-0 |

వసూలు చేయబడుచున్నది. ఇది రయితుకు కడవ గాని కష్టము. ఇతరచోట్ల ఫిబ్రవరిలో ప్రారంభమగుటచే మహసులు అయి రయితు ధాన్యసంపత్తుతో నుండును. ఇక్కడ కూడదు పైరులే ఎక్కుని దినాలలో ప్రారంభమగుచున్నది. అక్టోబరు వాయిదాకు మాత్రము సజ్జలొకటి వచ్చును. కాని రూపాయలో 10 అణాలు కట్టవలసి యీ భారవంతమైన పనులకు యిది ఎట్లు సహాయపడగలదు? వాయిదాల కాలమే గాక అసమతగూడ తొలగవలయును. వెంకటగిరి సంస్థానమునందు దవటగాని లేని యీ అన్యాయ అసమత ఏల ఇచట సాగింపబడుచున్నదో తెలియకున్నది. సంస్థానాధికారులు దీనిని సరిచేయుదురుగాక.

తిలక్ వ్యాస గ్రంథాలయము వారి ప్రచారము.

దర్శియందు తిలకు వ్యాసగ్రంథాలయమువారి రైతు కష్టముల బాపను అత్యంత తీవ్రప్రచారము సాగించుచున్నారు. ఎస్టేట్సులాండు చట్టములో కావలసినమార్పులగూర్చి ఒక అమూల్య పుస్తకమును ప్రకటించి పంచిపెట్టిరి. కిస్తీ అన్యాయమునుగూర్చి పెద్దపెద్ద గోడకాగితాలతో కరపత్రములతో ప్రజలకు తెలుపుచున్నారు. చట్టమున కిస్తీ వసూలును గూర్చిన 59-వ సూత్రమును కిస్తీ నాలుగు వాయిదాలలో ఫిబ్రవరిలో ప్రారంభము కావలయునను రీతిగా మార్చవలయునని విలువైన ప్రచారముగా చేయుచున్నారు. ఇది అత్యంత ముఖ్యమైనది. ఫలితము చేతికి వచ్చినప్పుడే వసూలు ప్రారంభించుట సంస్థానమునకు శ్రేయస్కరము. ప్రతి ప్రాంతీయులు యీ గ్రంథాలయము వారి మార్గమును అవలంబించుచో స్వసేవ జేసికొనినవారగుదురు.

బొబ్బిలి జమీందారీ రైతు సంఘము.

నూతన స్థాపనసంఘ కార్యనిర్వాహక వర్గమువారు.

ఈ సంఘమువారు బొబ్బిలిదరి నందు గొల్లపల్లి, పాతబొబ్బిలి, కృష్ణాపురం అను మూడు గ్రామములలో రెండురోజులనుండి ప్రచారము చేయుచు సుమారు 150 మందికి పైగా మెంబర్లను చేర్చిరి. ఇంకను వేలకొలది చేరు సూచనలు కనబడుచున్నవి. ఈ సంఘమువారు తక్కిన యీ జమీందారీలో నంతయు ప్రచారముసల్పి మెంబర్లను చేర్చదలచుచున్నారు. కొద్దిరోజులలో యీ సంఘము చేయు ప్రచారప్రణాళిక ప్రకటింపనున్నారు.

ఈ సంఘమువారు క్రింది కార్యనిర్వాహక సభ్యుల నెన్నుకొనిరి.

సాలా వెంకట సీతారామస్వామిగారు అధ్యక్షుడు, గోనా గోవిందరావుగారు ఉపాధ్యక్షుడు, అయ్యగారి సత్యనారాయణరావుగారు కార్యదర్శి, సాలా గోపాలరావుగారు సహాయ కార్యదర్శి, గోనా సీతారామస్వామిగారు కోశాధ్యక్షుడు, రాచిరాజు రాముదాసుగారు, అకుండి సుబ్రహ్మణ్య శర్మగారు, కోటగిరి సీతారామస్వామిగారు, గోనా సత్యనారాయణస్వామిగారు సభ్యులు.

(ఆంధ్రపత్రిక)

ఒక జమీందారు 5 లక్షల తోసివేయుట.

బీహారునందు తికారి జమీందారు హరిప్రసాద నారాయణసింగు బహద్దూరు గారు ప్రస్తుత ఆర్థిక దుస్థితినిచూచి తమ రయితులకు 5 లక్షల రూపాయల శిస్తు రిమిషను యిచ్చి ప్రజల తండ్రి అయినాడు. కోర్టులోని దావాల నన్నిటి వుపసంహరించుకొన్నాడు. ఈ మాన్యుని మార్గము ఇతర జమీందారులేల అనుసరించరాదు?

సంపాదకుడు, ప్రకాశకుడు:— నెల్లూరు వెంకట్రామానాయుడు; రామకృష్ణ ముద్రాక్షరశాలలో మన్నెపల్లి రామకృష్ణరావుగారిచే ముద్రితము, నెల్లూరు.